# తెలుగు మాస్టారు (నవలిక)

శ్రీ ఇచ్ఛాపురపు రామచంద్రం

(గతసంచిక తరువాయి)

## 10

మెరిసేదంతా బంగారం కాదని మీరు చెప్పేవారు మాస్టారూ. ఉప్పుకప్పురంబు పద్యం అతి తరచుగా చదువుచునేవారు. జీవిత సూత్రాలా పద్యంలో ఇమిడి ఉన్నాయనేవారు.

క్లాసులో - జీవితసారాన్ని బోధించినవారు మీరే.

విచిత్రంగా మీకు జీవితంతో రాజీపడటం తెలీదు!

ఏమిటి మాస్టారూ యిది?

ఎలా అర్థం చేసుకోమంటారీ విచిత్రాన్ని?

మీరు జీవించాలి మాస్టారూ,
నిశ్చింతగా జీవించాలి.
జీవనవాహిని వడిదుడుకుల కెదురు నిలిచి నిల దొక్కుకునే ఓపిక యీ వయసులో మీకింకా ఎక్కడుంది?

పొరపాటో గ్రహపాటో అనుకుంటూనే చిన్నమ్మాయి భవానిని స్కూలుఫైనలువరకూ చదివించారు.

అది ఎంత మంచిపని అయింది!

జీవితాంతమూ స్వశక్తిమీద ఆధారపడుతూ జీవించగలగడం మహావరమే ఏనాడైనా జీవితం. మగతనం కలవారెవరూ కాదనలేని కఠిన సత్యమే కాని—

అన్నివేళలా అందరికీ అన్ని వరాలూ లభిస్తే మానవజాతి మహో చరిత్ర యిలా ఎందుకుంటుంది మాస్టారూ?

అందని వరాలు మిగులుతూ ఉండబట్టే కదా జీవితం నిరంతరం ముందుచూపు చూసేదీ, ముందడుగు వేసేదీ!

మీకు తెలియదని కాదు.

ప్రమాదో ధీమతా మపి...

గుర్తు చేస్తున్నానంతే.

ఇప్పుడు మీకు మిగిలిందేమిటి మాస్టారూ?

అరా ంగి అప మించింది.

అబ్బాయిలు అందకుండాపోయారు.

పెద్దమ్మాయి అత్తారింట ఉంది.

మిగిలింది - చిన్నమ్మాయి భవాని!

ఆస్తిపాస్తులు లేవు.

అప్పులకి చెల్లుపెట్టేశారు.

అదీ ఓ విధంగా అదృష్టమే మాస్టారూ?

శేషం సున్నా అనడం ఎంతమందికి?

ఉద్యోగం మీనుంచి శలవు తీసుకుంది.

ఊరితో ఏ సంబంధమూ మిగలలేదు.

రేపు గడవడం సమస్య.

జీవితం - భవిష్యత్తు - ప్రశ్నార్థకం.

మిగిలిన ఒకే ఒక్క ఆశాకిరణం భవానీ.

అవకాశాన్ని చేజార్చుకోకండి.

భవానిని ఉద్యోగంలో చేరనివ్వండి.

ఇందులో తప్పేమీ లేదు.

కాలాన్ననుసరించి పోవాలికదా?

శ్రీనాథుడు-'వెల్లుల్లిన్ తినపిష్టమున్ మెరిసిన్ విశ్వప్రవడ్డింపగా' అని వాపోయిన సందర్భాన్నెంత చక్కగా విపులీకరించి- మానవుడెంత బలహీనుడో మాకు తెలియజెప్పిన వైనం - మీరే మరచిపోయారా తెలుగు మాస్టారూ?

కాలం మారింది మాస్టారూ.

భవానికి మీరు పెళ్ళి చెయ్యలేరు.

ఆమె చదువుకున్న చదువుకి - గుమాస్తా ఉద్యోగం దొరకడం

యీ రోజులో నగరమే వాస్తవిక దృష్టితో ఆలోచించండి.

భవాని ఉద్యోగంలో చేరడంకంటె మార్గాంతరమేముంది?

మీ సమస్యకి మరో పరిష్కారంలేదు మాస్టారూ...లేదు.

అమ్మాయి ఉద్యోగం చెయ్యడం అంత క్షమార్హంకాని నేరమేమీ కాదిప్పుడు.

కట్నాలు గుమ్మరించి మీరేం పెళ్ళి చెయ్యగలరు?

అప్పుదొరకడానికయినా మీకు ఆస్తి ఏముందని?

మనిషికీ మనసుకీ విలువలేని కాలమిది. అందుచేత-మీకు అప్పు దొరకడం అసాధ్యమే.

విశాఖపట్నం నగరమే కావచ్చు.

నగరంలోమాత్రం మనుషులు జీవించరూ?

"సరేనయ్యా...అలాగే వెళ్ళాను. అమ్మాయి ఉద్యోగం చేస్తూంటే దానిమీదపడి బ్రతుకు వెళ్ళదీసుకుంటాను.

ఏం ఖర్మ రాసిపెట్టావయ్యా, భగవంతుడా! చివరి కీస్థితి రాసిపెట్టావా నా నొసట? వాపోయారు మాస్టారు. ప్రీ విత ం అధ మాధమం. అమ్మాయికి పెళ్ళిచేసి అత్తారింటికి పంపవలసిందిపోయి-దాని సంపాదనతో కడుపు నింపుకోడమా! ...శివ శివా..."

"మీరిలా విచారించవవసరంలేదు మాస్టారూ. నగరంలో మీవంటి వారి విద్వత్తు కి పనితగిలకమానదు. ఏ ట్యుటోరియల్ కాలెజీలోనో మీకు ఉద్యోగం దొరుకుతుంది.

ఐనా నాకు తెలియక అడుగుతాను అమ్మాయిమీద ఆధారపడటం అంత అన్యాయంగా భావించాలా? అబ్బాయిమీద ఆధారపడటంలో లేనినేరం-

తెలుగు మాస్టారు కాస్త యిబ్బందిగా ముఖం పెట్టారు.

బాధ ప్రతి ఫలిస్తున్న కంఠంతో "నీకు తెలియదయ్యా...కుర్రవాడివి. స్త్రీ సంపాదనమీద ఆధారపడటంలో అనేక చిక్కులున్నాయి. అవి అనుభవైక వేద్యాలు. పెద్దలు ఊరికే చెప్పరయ్యా. పెద్దలమాట-చద్దెన్నం మూట. సరే. విచారించడంకంటే నేను మాత్రం చెయ్యగలిగేదేముంది? నా నొసట ఏం వ్రాసిపెట్టి ఉంటే అదే జరుగుతుంది. కానియ్." అని-దీర్ఘంగా నిట్టూర్చారు.

పరాన్న భుక్కులు కావడంలోనే పరమానందం పొందుతూ అదే పయోజకత్వంగా భావించే అశేష ప్రజానీకానికి తెలుగుమాస్టారి స్వతంత్ర జీవనాదర్శం ఎంటికింద రాయే.

వినాదెవ్వేన జీవనం-కోరుకున్నా - ఒకరిమీద ఆధారపడి తన మనుగడని సుఖవంతం చేసుకోడం సుతరామూ తెలుగు మాస్టారికి యిష్టంలేదు. అయితే-పరిస్థితులకు లొంగని మనుష్యులెవరుంటారు?

తెలుగు మాస్టారూ వారిలో జమ ఐపోయారు.

జీవితంముందు-ఎన్నోసార్లో ఓడిపోయారు.

## 11

ఏమిటి మాస్టారూ, మరీ యింత మొహమాటమూ, అభిమానమూ ఐతే ఎలా? నగరంలో నరుడు-డాబుతోనే బ్రతుకుతాడు.

ఈ వూరు-విశాఖపట్నం వచ్చాక-మీరెందుకో దిగులుగా ఉంటున్నారు. చెప్పండి మాస్టారూ, నాకు చెప్పండి.

"ఏం చెప్పమంటావయ్యా?"...నీళ్ళు నమిలారు మాస్టారు.

"ఫరవాలేదు, చెప్పండి మాస్టారూ. నేను మీ శిష్యుణ్ని... మీ దిగులు నా ముందు దింపుకొండి. గుండెలు తేలిక పరచుకొండి."

"ఆ వూరు వదిలి యీ వూరు రావడం-తెలివి తక్కువపనే చేశానయ్యా!"

"ఎందుకని అలా అనుకుంటున్నారు మాస్టారూ?"

స్థాయి తగ్గించి-మెల్లగా అన్నారు తెలుగుమాస్టారు. "అక్కడయితే-గుమ్మం దిగేసరికి-ఆప్యాయంగా నమస్కారాలెదురయ్యేవి. నలుగురూ మాస్టారూ అంటూ పలకరించేవారు. కష్టమూ సుఖమూ చెప్పేవారు వినేవారు. ఇక్కడ పన్నెత్తి పలకరించే నాధుడే లేడు."

"అయ్యో మాస్టారూ ఇది పట్నం. ఇక్కడ జీవితమంటే పరుగు పందెం. నత్త నడకకాదు. ఇది పట్టి స్వార్థపరుల నిలయం. ఎవరికీ మరొకరి గోడు వినవలసిన సహృదయతా ఉండదు, సమయమూ ఉండదు నాగరిక జీవితమంటే-ఎవరికివారే యమునాతీరే."

"అలా అయితే మనిషి బతుక్కి అర్థమేమిటి? పయోజనమేమిటి? ఎదుటి మనిషి గురించి అక్కరలేని మనిషికి-మనస్సనేది ఉందని ఎలా అనుకోవడం? పదిమందితో చావు పెళ్ళితో సమానమన్నారు పెద్దలు. అంటే అర్థమేమిటి?

మనిషి సుఖసౌఖ్యాలూ శాంతీ - సహజీవనంలోనే ఉన్నాయి, ఈ చిన్న నిజంతెలుసుకుని ఆచరించలేకపోతే మనిషి ఆధిక్యతేమున్నది? పశుపక్ష్యాదులూ, క్రిమికీటకాదులూ - వీటిలోనే సహజీవన సౌభాగ్యాన్ని తెలుసుకోగలిగిన తెగలున్నాయే-చీమలవంటివి! మెదడున్న మానవులు ఒంటరి బతుకుని కౌగిలించుకుని బందికానాలో మల్లె బ్రతకడం ఎంత దౌర్భాగ్యం!-"

వాపోయారు తెలుగు మాస్టారు.

ప్రవక లా వచించకపోయినా, రాజకీయ నాయకుడిలా వేదిక లెక్కి అబద్ధాలాడకపోయినా - తెలుగు మాస్టారు సంస్కర్త నిజమయిన సంస్కర్త. ఆయన సంస్కారం హృదయగతం. అనవసరంగా మాటలలో వొలికిపోదు

నేనేం చెప్పాలను?

ఐకమత్యమే మహాభాగ్యము.

పదిమందితో చావయినా పెళ్ళితో సమానం.

కలసిఉంటే కలదు సుఖం.

మానవులంతా ఒకటే...

ఓహ్! చెప్పుకుందుకయితే బోలెడన్ని నీతివాక్యాలు, నుడులు-నానుడులు

ఆచరణలో ?... శూన్యం.

ఎక్కడో తెలుగుమాస్టారి వంటి వారుతప్ప — ఆదర్శాలను ఆచరణలో పెట గలిగే మనుషులెందరు ?

మా తెలుగు మాస్టారికి మరో ప్రత్యేకత ఉంది.

ఆత్మస్తుతి అంటే కిట్టదు,

అందుకే ఆయన ఈ కాలానికి పనికిరారనుకుంటాము.

స్వంత డబ్బాతో ప్రపంచాన్నదరగొట్టాలని ప్రతివాడూ తల మునకలయ్యే యీరోజులలో – ఒకరి ఘనతను గుర్తించే ఓపికా తీరికా ఎవరికున్నాయి ?

పోనెండి మాస్టారూ. ఈ కుటిల నీతులతోనూ, కుహనా జీవన విధానాలతోనూ మీ మనసు కలుషితంచేసుకోకండి. మీ ఆలోచనా పద్ధతే సహజమైనదీ స్వచ్ఛమైనదీ. మీరెందుకు మారాలి ? కాలమే మారాలి. అదే మంచిది—సాధ్యమైతే.

వ్యవస్థా మహావృక్షం ఎంత ఎండిపోతూ వస్తున్నా – అక్కడక్కడ మళ్ళీ కొత్త చిగుళ్ళు వేయకపోవడంలేదు. ఆ చిగుళ్ళకి కారణం మీవంటి మంచివారే.

* * *

ప్రపంచాన్ని నేను తప్పుగా అంచనా వేసుకున్నాను. !

వట్టి గొడ్డుని పాడి ఆవుగా పొరపడ్డాను.

తెలుగు మాస్టారికి ఒకంతట ఉద్యోగం దొరకలేదు ట్యుటోరియల్ కాలేజిలో. ఊరికే దరఖాస్తు పంపినంతమాత్రాన ఉద్యోగం దొరికే రామరాజ్యమా యిది ! ప్రజాస్వామ్యం పాలిస్తున్న రోజులు. ముసుగు తీస్తే అంతా స్వార్థమేకదా!

మనిషికంటె ఓటుకి విలువెక్కువ.

మంచితనం మారనినాణెమైపోయిన రోజులాయె.

ఉద్యోగంలో చేరిన భవాని—కొంత మారక తప్పలేదు.

యువతరం—వెల్లువలో పూచిక పుల్ల.

సుడిగాలిలో దూదిపింజె,

భవాని-వాతావరణానుగుణంగా వస్త్రధారణ వైఖరీ మార్చుకోడం ప్రారంభించింది.

మాస్టారి మనసుతో ముల్లు గుచ్చుకుంది.

వ్యక్తిత్వాన్ని గౌరవించగలిగే ఉన్నతులు వేషధారణని పట్టించుకోరు. మనిషి గౌరవం సంపాదించుకోవలసింది విద్యతోనూ ప్రవర్తనతోనూ తప్ప వేషంద్వారా కాదని నమ్మే తెలుగుమాస్టారు—అమ్మాయి అసభ్య వస్త్రధారణని ఆమోదించలేక పోవడంలో ఆశ్చర్యమేముంది ?

---

**Statement about ownership and other particulars about newspaper**

**BHARATI**

FORM IV (Rule 8)

1. Place of Publication : Vijayawada
2. Periodicity of its Publication : Monthly
3. Printer's Name : Sri S. Radhakrishna
   Whether citizen of India : Yes
   Address : 16, Luz Avenue, Mylapore, Madras-4
4. Publisher's Name ; Sri S. Radhakrishna
   Whether citizen of India : Yes
   Address : 16, Luz Avenue, Mylapore, Madras-4
5. Editor's Name : Sri S. Radhakrishna
   Whether citizen of India : Yes
   Address : 16, Luz Avenue, Mylapore, Madras-4

Names and addresses of Individuals who own the newspaper and partners or share holders holding more than one percent of the total capital :

| Names | Addresses |
|---|---|
| 1. Mrs. S. Kamakshamma | 16, Luz Avenue Mylapore, Madras.4. |
| 2. Mr S. Radhakrishna | Do |
| 3. Mr. S. Nageswara Rao | Do |
| 4. Mrs. S. Rajeswari | Do |
| 5. Mrs. S. Seshamma | Do |
| 6. Mr. S. Sreeramamurty | 14/15, Luz Church Road, Madras.4. |

Trustee, Kasinadhuni Nageswara Rao, Sivalenka Sambhu Prasad Dharma nidhi.

7. Dr. P. S. N. Murthi, P. O. Yellamanchili, Vizag Dt

I, S. Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**S. RADHAKRISHNA**

1—3—'77 Signature of Publisher

తెలుగు మాస్టారెప్పుడూ నిరాడంబర ప్రియులే.

వారెప్పుడూ మోకాలు దిగని నలభయ్యో నంబరు పంచెలే తప్ప గ్లాస్కో పంచెలు కట్టలేదు.

బయటకు వస్తే చొక్కా - పొడవు చేతులది - కప్పుకునేవారు. ఆ దాదాపు నీర్కావిదే.

ఫ్యాషనెంతగా మారినా - మాదిగ కుట్టిన చెప్పులే వేసుకుంటారు కాని కంపెనీ జోడు నలంకరించరు.

నిరాడంబరత విషయంలో తెలుగు మాస్టారు మరో గాంధీయే! కాని - వారు గాంధీగారి కొన్ని మతాలతో ఏకీభవించేవారు కారు. ముఖ్యంగా కులమత సమానత్వమూ, హరిజనులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడమూ వీటితో. తెలుగుమాస్టారు ఆవేశపడుతూ తమ వాదనని వివరిస్తుంటే - వారి మాటలు నిజమేమో అనిపించేవి. హిందూ మతం, ఆర్యధర్మమూ - మా కర్ణంకాని పదాలు చాలా దొర్లించేవారు తమ ఉపన్యాసంలో. వారు చెప్పినంతసేపూ తమాషాగా ఉండేవి.

పులి కడుపున పిల్లి పిల్ల పుడితే-భరించడం కష్టమే మరి

భవాని ఆధునాతన నాగరికతలో కొట్టుకుపోతూంటే అంగీకరించలేకపోయారు తెలుగు మాస్టారు.

ఆఫీసులో చక్కగా పనిచేసి నలుగురి మెప్పు సంపాదించాలమ్మా. దానివల్ల నీకూ చాలా తృప్తి కలుగుతుంది. సక్రమంగా కర్తవ్యం నిర్వహించడం మూలంగా కలిగే ఆనందం వర్ణనాతీతం.

సౌందర్యం-హృదయానికి సంబంధించినది.

నకిలీ మెరుపులు అశాశ్వతాలు. వీటికోసం ఎందుకలా కాలాన్నీ, ధనాన్నీ వృధా చేసావు?"

మాస్టారి మందలింపులు అమ్మాయికి నచ్చలేదు.

భవాని తప్పేమాత్రం ఏముంది?

యువతరం యుగసంధిలో కొట్టుమిట్టాడుతూంది. అడుగడుక్కీ సంఘర్షణే. నవనాగరికత అత్యంత ఆకర్షణీయం. యువతీయువకుల హృదయాలకు పగ్గాలువేసి లాక్కుంటుంది ఆ పగ్గాల నుంచి భవానీ కూడా బయట పడలేని బలహీనురాలైపోయింది.

'వృద్ధుల బుద్ధులు సంచలింపవే' అన్న భారతంలోని వాక్యం తండ్రి కాపాదించింది. ఆయన చెప్పే నీతులన్నీ గాలికబుర్లగానే జమ కట్టేసింది. నలుగురినీ బతిమాలి - ట్యుటోరియల్ కాలేజీలో పొద్దుటోగంటా, సాయంత్రం ఓ గంటా పాఠాలు కుదిర్చింది. దానితో అమ్మాయి స్వేచ్ఛావిహారాలకు కొంత వెసులుబాటు కలిగింది.

అమ్మాయి కోరుకున్నది అదే.

చెప్పవచ్చే దేమిటంటే-

రికమెండేషన్ లేకుండా మాస్టారి విద్వత్తుకి గుర్తింపు దొరకలేదు.

బాగుపడమని చెప్పడం- చాదస్తమైపోయింది.

చెడిపోవద్దని చెవినిల్లుగట్టుకు పోరడం- నేరమైపోయింది.

భవానిని-కన్నతండ్రికంటె కుహనా నాగరికతే కట్టిపడేసుకుంది.

తండ్రిని తనయే దూరంగా ఉంచడం ప్రారంభించింది.

అవును.

ఆయన తెలుగు మాస్టారు

జీవితం ఎన్ని రకాలుగా వెక్కిరించినా ఏమీ ఎదిరించలేని తెలుగు మాస్టారు!

## 12

విపులాచ పృథ్వీ-

మీరే చెప్పేవారుకదా తెలుగు మాస్టారూ!

అసలు మీరు చెప్పనిదేముందని?

మీరొక విజ్ఞాన సర్వస్వం

వీందుకు మాస్టారూ మీలో మీరే అంతగా కుమిలిపోతారు ?

మానవ చిత్తవృత్తులు మహాద్భుతాలుకదా!

విప్పుడు ఎవరు ఏం చేసినా ఆశ్చర్యపోనవసరంలేదనీ కలియుగంలో ధర్మం ఒంటికాలుమీద నడుస్తుందనీ- అది కూడా కుంటికాలౌతుందనీ తరచుగా చెప్పేవారు మరచిపోయారా?

ధర్మార్థ కామమోక్షాలలో మధ్య రెండే కలికాలాన్ని పరిపాలిస్తాయని వివరించేవారే! వీరబ్రహ్మంగారి పలుకులకు భాష్యం చెప్పేవారే! మరచిపోయారా మాస్టారూ ?

అన్నీ తెలిసిన మీరే యింత బాధపడితే-మాబోటి మామూలు మనుషులేమైపోవాలి?

ఐనా- భవానీ నువ్వెందుకమ్మా, అటువంటి పనిచేశావు?

ఇంటా వంటా ఎవరూ యింతవరకూ చేయని సాహసం- నువ్వెందుకు మొదలుపెట్టావమ్మా?

అహితాగ్నిలాంటి కుటుంబమే!

కులమూ మతమూ కాదని మీ నాన్నగారి గుండెలలో కార్చిచ్చురేపి-కులాంతర వివాహం చేసుకుంటావా!

మీ నాన్నగారేమైపోవాలని?

తల్లిదండ్రులు దైవసమానులే. మీ నాన్నగారు యీ పాఠం

నీకు బోధించలేదా ? వారి హితవులు–కన్నబిడ్డలే పెడచెవిని పెడితే–ఎంత నగుబాటు! పెరటిచెట్టు మందుకి పనికిరాదన్న సామెతని నువ్వు నిజం చేశావా! గుండెలు తీసిన బంటువై పోయావా!

ఇంకెంతకాలం ఉంటారని మీ నాన్నగారు ?

ఈ వృద్ధాప్యంలో–అసలే నెగడులాఉన్న వారి హృదయంలో మరిన్ని నిప్పులు చెరగి పోవడం–మంచిపనేనా?

నువ్వు చేసిన తొందరపనికి ఆయన ఏం శిక్ష విధించుకున్నారో. చూడు !

నీ హృదయం కరగడంలేదూ ?

నీకు జాలి కలగడంలేదూ?

అమ్మాయిని కంటికి దూరం చేసుకోగలిగేంత కఠినులు కాలేక యింటిముందు పంచలో నివసించడం ప్రారంభించారు. భార్యాభర్తల గదిలోకి అడుగు పెటడమే మానేశారు. వారి ఆచారాలూ నిష్ఠానియమాలూ అటువంటివి. అయినా అమ్మాయిని చూడకుండా ఉండలేదాయన నవనీత హృదయం.

తెలుగు మాస్టారు కరుణా సముద్రులు. దయా సింధువు.

ఎవరినీ శిక్షించలేని సున్నిత మనస్కులు.

అందుకే ఆ వయసులో చాలామందిలా అమ్మాయి కులాంతర వివాహం చేసుకుందని దూరం చేసుకోలేదు !

దూరంనుంచే అయినా అమ్మాయిని చూసుకునేవారు.

ఆయన ఆ మాత్రం అయినా–నియమాన్ని సడలించారంటే–అది ఆయన సహృదయతే. అంతవయసులో – నియమోల్లంఘనని సహించడానికి ఎంత శాంతమూ సంయమనమూ ఉండాలి !

ఆ పంచలో–ఇంత ఉడకేసుకుతింటూ–పలకరించే దిక్కులేక–గడిపేవారు తెలుగు మాస్టారు.

ఆ రోజులలో ఆయన అలవాటుగా గొంతెత్తి భజగోవింద శ్లోకాలు పాడుకుందుకూ, భక్తి పద్యాలు పాడుకుందుకూ స్వేచ్ఛ కరవయింది. కంఠమెత్తి గానంచేయబోతే –

అమ్మాయీ అల్లుడూ ఏమిటీ న్యూసెన్సనేవారు !

నిజం. నిజం.

నాగరికులకు–భక్తిపాటలూ, ముక్తి గీతాలూ మహా న్యూసెన్సే.

సినిమాపాటలకి–ప్రేమగీతాలకి అలవాటుపడిన చెవులకి భజగోవింద శ్లోకాలు పడతాయా ?

వసంతకాలంలో కంఠం తెగనరికబడిన కోయిలలా – వ్యధ


ఆంధ్ర సచిత్ర వారపత్రిక

[ స్థాపితం : 1908 ]

గాంధీనగరం, విజయవాడ – 3

ఇంటిల్లి అందరికీ ఆనందాన్ని ఇచ్చే శీర్షికలు ! కథలు !! బొమ్మలు !!!

★ సాహిత్య విలువలున్న సీరియల్ కథలు

★ వైవిధ్యం వున్న కథానికలు

★ అన్ని తరాలవారినీ అలరించే "ప్రశ్నావళి" "ధర్మపథం" కార్టూన్‌లు మొదలైన వాటితో ఏవారానికి ఆ వారమే కొత్తదనాన్ని పుణికిపుచ్చుకుని మీకు అందుతుంది !

విడి ప్రతి వెల 75 పైసలు

సంవత్సర చందా (పోస్టుద్వారా) రు. 41-60 పై.

ఆరు మాసాలకు రు. 20-80 పై

మీ స్థానిక ఏజంటుద్వారా తెప్పించుకుంటే ప్రతీవారం తెల్లారేసరికల్లా మీముందు వుంటుంది

రచనలు పంపే చిరునామా :

ఎడిటర్, ఆంధ్ర సచిత్ర వారపత్రిక
గాంధీనగరం, విజయవాడ 3.

ఇతర వివరాలకు :

మేనేజరు, ఆంధ్రపత్రిక
గాంధీనగరం, విజయవాడ 3.

చెందుతూ గొంతులోనే పాడుకునేవారు తెలుగుమాస్టారు. అది — గొణుగుడు. ఎవరూ లేకపోడం ఎంత దుస్థితి!

ఉండీ లేకపోడం-అంతకంటే శాపం.

అయినా భరిస్తూ వచ్చారు.

తెలుగు మాస్టారంటే సహనశీలురు.

వార్ధక్యంలో ఏకాంతం—ఎలా భరించారో!

## 13

ఎందుకు మాస్టారూ అలా నిలబడిపోయారు?

ఏమిటంత తదేకంగా చూస్తున్నారు?

"ఈ వయస్సులో నన్నాకర్షించేది మరేమిటి, మృత్యువుతప్ప?"

"మృత్యువుకి గురి అయిన ఆ వ్యక్తిలో చూడటానికేముంది మాస్టారూ?"

"ఉంది .. జీవితం ఘనంగా సాగించుకోడం గొప్పతనంకాదు. కాని-ఘనంగా మరణించగలగడం ఉందే - అది కేవలం అదృష్టం. ఆ శవాన్ని చూస్తే నాకు అసూయగా ఉంది!"

"మీరు-అసూయపడుతున్నారా!?"

"ఔనయ్యా! అసూయే కలుగుతూంది. చూడు. చక్కగా ఆ కొడుకులు అన్ని విధులూ శాస్త్రోక్తంగా జరిపించి - సంస్కారం ఏర్పాటు చేస్తున్నారు ఇంత సంప్రదాయంగా సంస్కారం జరగడానికెంత పుణ్యాత్ముడై ఉండాలో! నా కటువంటి పుణ్యం ఉందా అని?

నా శవానికి యిలా దహన సంస్కారాలు జరుగుతాయా? నాకు పుణ్యలోకాల ప్రాప్తి ఉందా? అదే ఆలోచిస్తున్నాను.

నన్ను దహనం చెయ్యడానికేనా నాకొడుకులు వస్తారో రారో?

వాళ్ళకి నా మరణవార్త అందుతుందో అందదో!"

దిగులుగా భారంగా అన్నారు తెలుగు మాస్టారు.

జాలితో నా హృదయం ఆర్ద్రం ఐపోయింది.

ఏమిటిది మాస్టారూ?

ఈ ఆలోచన లేమిటి?

మీరు చిరంజీవులు కావాలి.

మీ మంచితనం కలకాలం ఉండాలి.

చావుగురించి ఆలోచించకండి.

నాకు దిగులేస్తూంది.

ఒక్కసారి చిరునవ్వు నవ్వండి.

నాకు ధైర్యం చెప్పండి.

సమాజానికి పెద్ద దిక్కు మీరు.

మీరు కాకపోతే మాకు నీతులు చెప్పేదెవరు?

మా బ్రతుకులు తీర్చి దిద్దే దెవరు?

తాజ్‌మహల్ అంతర్ధానాన్నీ,

పృథివీతలం మాయం కావడాన్నీ,

వెన్నెల శాశ్వతంగా అంతరించడాన్నీ —

ఊహించుకోనయినా ఊహించుకోలేను మాస్టారూ.

ఆ తలపుకే వొడలు జలదరిస్తుంది భయంతో.

వద్దు మాస్టారూ, వద్దు.

మీరు యీ లోకం వదలవద్దు.

మీలాటి మంచి తెలుగు మాస్టారు మా కెప్పుడూ మిగిలి ఉండాలి.

అటువంటి అదృష్టాన్ని మా కనుగ్రహించండి.

మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి.

మాకు మీరు మరో దేముడు.

మంచి మనిషిలో దేముడు కనిపిస్తాడని మీరే చెప్పారు.

మరచిపోకండి మాస్టారూ, మరచి పోకండి,

మమ్మల్ని-మీ శిష్యుల్ని మరచిపోకండి.

## 14

జీవితమంతా ఒకెత్తు.

చరమాంకం ఒకెత్తు.

తిరిగిరాని ప్రయాణానికి రైలెక్కే బాటసారికి వెచ్చని వీడ్కోలు ఎంతయినా అవసరం.

జీవితంలో ఎన్ని శాపాలనయినా భరించవచ్చుగానీ అంతిమ యాత్ర అసంతృప్తిగా సాగడం అతిదుర్భరము.

జీవిత కావ్యానికి ప్రారంభం ఎప్పుడూ ఒకటే. ఎటొచ్చీ ముగింపులోనే వైవిధ్యమంతా.

ఈ చివరిఘట్టాన్ననుసరించే జీవిత కావ్యం సుఖాంతమో, విషాదాంతమో అయేది.

ఒక వెచ్చని వీడ్కోలు:

చెమర్చిన నేత్రద్వయం.

జాలిపడిన హృదయం.

లభించకపోబట్టేగా దేవదాసు జీవితం విషాదంగా ముగిసింది?

తెలుగు మాస్టారి జీవితమూ విషాదాంతమే!

జాలిగొలిపే కథకు నాయకులయ్యారు.

చివరి క్షణంవరకూ విషాదమే ఆవరించగా—

వెంటతీసుకు వెళ్ళేందుకు—తీరని కోరికలుతప్ప మరేమీలేకపోగా—

ఎంతవిషాదంగా నిష్క్రమించారు మాస్టారూ!

భావుకులయిన మీరు మృత్యువు గురించి కూడా ఎంతో సుంద
...ంగ ఊహించుకునేవారు. నాకు తెలుసు మీ మనసు.

మృత్యువుకి కూడా దయలేదు తెలుగు మాస్టారిమీద.

ఆయన—జీవితాన్ని పట్టుకుని కౌగలించుకోలేదు.

మృత్యువుని తిరస్కరించనూలేదు.

ఎటొచ్చీ హుందా అయిన మృతిని కోరుకున్నారు.

అనాయాస మరణం...

ఊహూఁ.

అది ఆయనకి లభించలేదు.

యాక్సిడెంటులో....

కొన్ని నిముషాలు నరకయాతన ననుభవించి...

దిక్కులేకుండా...

కన్నుమూశారు.

ఆ చివరి క్షణాలలో ఎంత సంఘర్షణ ననుభవించారో?

ఎంత ఆవేదన పడ్డారో!

మాస్టారూ...దేముణ్ని క్షమించండి.

అనాయాస మరణమూ, వినాదైన్యేన జీవితమూ—

రెండు వరాలలోనూ ఒకటీ మీకివ్వలేదు దేవుడు.

దేవుడుకూడా మారిపోయాడు మాస్టారూ.

మునపటిలా మంచివారి మొరలు వినిపించుకోడంలేదు.

లంచాలు పట్టడం మరిగాడు.

లుబ్ధుడైపోయాడు.

మీకూ నాకూ అందడు.

మోసపోయారు మాస్టారూ,

మోసపోయారు.

* * *

చితి మండుతోంది.

నా కన్నీటికి ఆనకట లులేవు.

తెలుగు మాస్టారు యికలేరు.

ఈ భావన నన్ను దుఃఖితుణ్ని చేసినదులుకూంది.

ఒక విచిత్రమయిన ఆలోచన నన్ను విభ్రాంతుడిని చేస్తూంది.

అందరు తెలుగు మాస్టార్లూ యిలాగ లేకుండాపోతే ఏమౌతుంది?

అప్పుడు—తెలుగుదేశ స్వరూపం ఎలా ఉంటుంది?

ఊహే బహు భయంకరంగా తోస్తూంది.

మన ప్రాచీనత, సంస్కృతి, మంచితనం, మానవత్వం— యివన్నీ ఒక్కొక్క తెలుగు మాస్టారితోనూ, కొద్దికొద్దిగా అంతరించిపోతాయేమో! పతనంవంక సాగే పరుగు తాలూకు వేగం తగ్గించేందుకు తెలుగు మాస్టార్లు లేకపోతే సంఘం ఏమైపోతుందో!

ఉపాధ్యాయులు—సమాజానికి తోటమాలులు.

ఉపాధ్యాయులు పిల్లలకి—విజ్ఞానదాతలు.

ముఖ్యంగా—తెలుగుమాస్టారు—పిల్లలకి ఆప్తులు. ఆత్మీయులు.

జీవితం గురించి ఎక్కువ తెలియజెప్పేవారు తెలుగుమాస్టారే.

ప్రతివారి జీవితంలోనూ తెలుగు మాస్టారి ప్రభావం తక్కువేమీకాదు.

ఎంత పెద్దవారయినా—వెనక్కి తిరిగి చూసుకుంటే— తప్పకుండా తెలుగు మాస్టారెదురుగా తీరుతారు.

* * *

మాస్టారూ,

తెలుగు మాస్టారూ,

మీ కివే నా నమోవాకములు.

స్వీకరించి—ఆశీర్వదించండి.

(అయిపోయింది)